

18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



**అనంతపురం | శ్రీ సత్యసాయి**

సోమవారం | 06 జనవరి 2025 | పేజీలు 11


## సంపద సృష్టికర్తలు

# ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

### రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.9151 కోట్లు కేటాయింపు

**కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి వి. సోమన్న**

**విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ...**

**ఎంపీ పార్థసారథి, మంత్రి సవితమ్మ**



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడులు సంపద సృష్టికర్త లని కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి వి. సోమన్న అభివర్ణించారు. ఆదివారం పెనుకొండ పట్టణంలో అనంతపురం, ధర్మవరం, పుట్టపర్తి మధ్య రైల్వే ట్రాక్ ల ను కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్ర మానికి కేంద్ర సహాయ మంత్రితో పాటు హిందూ పురం ఎంపీబి.కె.పార్థసారథి, రాష్ట్ర బి. సి, సంక్షేమం,

మిగతా 02 ▸▸

## ప్రసాదూ ఆరు నెలల్లోనే

# అభివృద్ధి అదుర్స్!!

### అన్ని వర్గాలను కలుపుకొని అర్బన్‌లో తనదైన మార్క్

**అనంతలో పలుచోట్ల ఆగిన పనులకు మోక్షం**

**ప్రతి గడపకు ప్రజా సంక్షేమ పథకాలు**

**సమస్యలు తెలుసుకుంటూ వారంలో ఐదు రోజులు ప్రజల సమక్షంలోనే**

**ప్రజా ఆశీస్సులతో కూటమికి మంచి పేరు తెస్తున్న ఎమ్మెల్యే**





అనంత అర్బన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న దృశ్యాలు...

అనంతపురం, మేజర్ న్యూస్

హామీ ఇచ్చాడు. మాట నిలుపుకున్నాడు. ఓటుతో ఆశీర్వదించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నికార్సయిన నాయకుడిలా ముద్ర వేసుకుంటున్నాడు. కేవలం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే ప్రభుత్వం నుండి అందే అన్ని సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చడమే కాకుండా ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటూ వారంలో ఐదు రోజులు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రసాదు మీ సేవలు అదుర్స్ అనేలా అనంతపురం అర్బన్ ప్రజల చేత మన్ననలు పొందుతున్నారు అర్బన్ ఎమ్మెల్యే. అది కూడా అర్బన్ లోని అన్ని వర్గాలను కలుపుకొని తనదైన మార్కు వేసుకుంటూ అసాధ్యాలను కూడా సుసాధ్యం చేస్తున్నాడు అని చెప్పవచ్చు.

04

### నాగలమడక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# రథోత్సంలో పరిటాల సునీత..

**సుబ్రహ్మణ్య షష్టి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత..**

**ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికిన పావగడ ఎమ్మెల్యే, మాజీ మంత్రి...**

**స్వయంగా రథాన్ని లాగిన పరిటాల సునీత...**



రామగిరి మేజర్ న్యూస్: ఆంధ్రా, కర్ణాటక సరిహద్దులోఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాగల మడక శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దర్శించుకున్నారు. నాగలమడకలో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలు రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వ స్తోంది. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పూజాది కార్యక్రమాలు, రథోత్సవంలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు మాజీ మంత్రి వెంకట రమణప్ప, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్,

మిగతా 02 ▸▸



### పని ఒత్తిడితో

# నలిగిపోతున్న నారీమణులు

**ఆర్డీవో కార్యాలయంలో రాత్రి 8 గంటలైనా మహిళ సిబ్బంది విధులు నిర్వహించాల్సిందే**

**కసువు నూకుతూ బాత్రూంలు కడుగుతూ అధికారులు తిన్న ప్లేట్లను శుభ్రం చేస్తున్న సబార్డినేట్లు**

**రాత్రి పూట ఆర్డీవో కార్యాలయంలోనే పడుకుంటున్నా ఏవో భూషణం**

**సబార్డినేట్లు ఎవరైనా ఏవోను ప్రశ్నిస్తే బదిలీతో సమాధానం**

మిగతా 04 ▸▸

# స్ఫూర్తి ప్రదాత.. అనంత వెంకటరెడ్డి





### 25వ వర్ధంతిలో వైఎస్ఆర్‌సీపీ నేతలు

అనంతపురం, మేజర్ న్యూస్ : నేటి తరం రాజకీయ నాయకులకు అనంత వెంకటరెడ్డి స్ఫూర్తి ప్రదాత అని ప్రజాప్రతి నిధులు, వైఎస్ఆర్‌సీపీ నేతలు తెలిపారు. ఆదివారం అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు, అనంత అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా అనంతపురం లోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జోహార్.. అనంత వెంకటరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరెడ్డి తనయుడు, వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీం,

మిగతా 04 ▸▸



# నీటి వృథా..

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఉన్న ఆర్థో వార్డు సమీపంలో సందర్శ కుల కోసం ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిల వద్ద నీరు వృథా అవుతుంది. కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసా రంగా వ్యవహారం కొనసాగుతోంది. పట్టించుకునే వారు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్న అధికారులతో మాత్రం ఏ మాత్రం చలనం లేకపోయింది. రోజుకు వేల లీటర్ల నీరు వృథా చేస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## నాగలమడక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవంలో పరిటాల సునీత..

›› మొదటి పేజీ తరువాయి

ఆలయ అధికారులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలకగా, పురోహితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా హోమం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే సునీత స్థానిక ఎమ్మెల్యే వెంకటేష్ గారితో కలిసి రథానికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవాన్ని ప్రారంభించి స్వయంగా కాసేపు రథాన్ని లాగారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు అంతా మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. నాగలమడక వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో జరిగిన షష్టి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం... వ్యక్తి అరెస్ట్

### కర్ణాటక మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్ఐ శివ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి కర్ణాటక మద్యాన్ని అమ్ముతుండగా పట్టుకుని అరెస్టు చేశామని ఎస్సై శివ తెలిపారు. స్టేషన్ కు రాబడిన సమాచారం మేరకు బెలుగుప్ప మండల కేంద్రంలో చెందిన వ్యక్తి కర్ణాటక మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి వ్యక్తిని పట్టుకొని, అతని వద్ద నుండి 70హైవార్డ్స్ బుడ్డీలను స్వాధీనం చేసుకొని వాటిని సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, కానిస్టేబుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి జీడిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమాంబ ఊరు దేవర



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో సోమవారం, మంగళవారం రెండు రోజులు శ్రీ పెద్దమాంబ ఊరు దేవర ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు. స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం పుష్యశుద్ధ విదియ తదియ సోమవారం సాయంత్రం పూజా కార్యక్రమాలు మొదలై రాత్రి 12:30 గంటలకు ముగుస్తాయని మంగళవారం జాతర ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు.

## రాజరాజేశ్వరి మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని హాటకేశ్వర స్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం శ్రీ రాజరాజేశ్వరి మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయి. జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో 22 మంది మహిళలు, బాలికలు పోటీలో పాల్గొన్నారు. ఉపాధ్యాయినులు అనురాధ, శ్రీదేవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సీనియర్ విభాగంలో యమున, సుష్మ, భారతి, జూనియర్ విభాగంలో చైత్ర, కీర్తన, తనుశ్రీ, తొలి మూడు స్థానాలను సాధించారు. విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయనిర్ణేతలు సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షులు విమల, ప్రధాన కార్యదర్శి సరస్వతి, గౌరవ అధ్యక్షులు సునంద, స్వకులసాలి సమాజ అధ్యక్షులు వెంకటేశులు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, విద్యావర్ధక సంఘం అధ్యక్షులు ఆనందరావు, మహిళా మండలి సభ్యులు మహిళలు, బాలికలు పాల్గొన్నారు.







### సంపద సృష్టికర్తలు

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

›› మొదటి పేజీ తరువాయి

జౌళి శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రైల్వే అజయ్ శర్మ, అమితేష్ కుమార్ , బెంగళూరు డివిజనల్ రైల్వే మేనేజర్, అడిష నల్ డివిజనల్ రైల్వే మేనేజర్, వివిధ రైల్వే విభాగాలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు, రైల్వే ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధికి నిర్వచనం అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం పాటుపడేసు పరిపాలన దక్షత కలిగిన నాయకుడని , చంద్రబాబు అంటే తనకు ఎంతో ఇష్టమ ని మంత్రి అన్నారు. ప్రస్తుతం ఈ వంతెన పెనుకొండ పట్టణం అనంతపురం, ధర్మవరం , పుట్టపర్తి మధ్య రైల్వే ట్రాక్ల మీదుగా రోడ్డు రాకపోస్తులకు అతు కులు లేకుండా సుల భతరం చేస్తున్నదని మంత్రి నేటితో పెనుకొండ వాసుల చిరకాల కోరిక నెరవేరిందని మంత్రి పేర్కొన్నారు. 2021 మార్చి 15 న నిర్మాణం సుమారు రూ.33.50 కోట్లతో 63.4 మీటర్లు అనంతపురం వైపు 443 మీటర్లు, పెనుకొండ వైపు 130 మీటర్ల అప్రోచ్ పొడవుగా ఈ వంతెన నిర్మాణం జరిగి నేడు ప్రజలకు ఉపయోగం ఉన్నట్లు మంత్రి తెలిపారు . రైల్వే శాఖకు సంబంధించి కేంద్ర బడ్జెట్ 2009 నుండి 2004 వరకు ఆంధ్రప్రదేశ్ సగటు వార్షిక రైల్వే బడ్జెట్ .రూ .886 కోట్లు కాగా ప్రస్తుతం 24 -25 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ. 9151 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. . పెనుకొండ లో కూడా రూ.20 కోట్ల రూపాయలతో గూడ్స్ నిర్మాణానికి పరిపాలన అనుమతి చర్యలు , రూ.3 00 కోట్లతో పెనుకొండ నుండి మాకాజి పల్లి డబ్లింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని చాకర్లపల్లి స్టేషన్ను నెల రోజుల్లో ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అలాగే పెనుగొండ, పుట్టపర్తి ప్రాంతంలో రైల్వే పనుల పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. చాకర్లపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న పనులు, పెనుగొండ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద అవసరమైన పనులు అన్నింటిని 30 రోజుల్లో నిర్మాణాల పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రైల్వే శాఖ అధికారులను సభ వేదిక నుంచే మంత్రి ఆదేశించారు. అలాగే హిందూపురం ఎంపీ పార్థసారథి,మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ల అభ్యర్థనలను మంత్రి స్పందించి ఆయా ప్రాంతాలలో కూడా సత్వరమే రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో కియా కార్ల పరిశ్రమ ఏర్పడడంతో ట్రాఫిక్ సమస్య కూడా ఉందని పర్యాటక కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతానికి ప్రత్యేక సహకారాలు అందించాలని ధర్మవరం నుండి హిందూపురం వరకు మచిలీపట్నం రైలు సదుపాయాలు, హౌరా నర్సాపురం కె ఎస్ ఆర్ బెంగళూరు రైళ్లను తను కూడా రైల్వేస్టేషన్ల లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో స్ఫూర్తి దాయకంగా భావితరాల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో అనతి కాలంలోనే ఒకవైపు పోలవరం మరోవైపు అమరావతి పనులు ప్రభుత్వం ద్వారా జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. అయితే ఈ ప్రాంతాన్ని ఆదుకునే దిశగా దూర దృష్టితో ఆలోచించి పెనుగొండ వద్ద కియా కార్ల సంస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని మంత్రి సవితమ్మ తెలిపారు. ప్రజలు, పర్యాటకులకు రైల్వే సేవలు అవసరం గా గుర్తించి సహకారాలు అందించాలని మంత్రిని కోరారు. పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గంలోని కొత్తచెరువు రైల్వే అండర్ బ్రిడ్జిని రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా మార్చా లని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఆర్ డి ఓ ఆనంద్, శ్రీధర్, ఏసీఎం ఉమేష్ నాయక్, టి. ఐ. సతీష్ రెడ్డి, పెనుగొండ రైల్వే స్టేషన్ ఎస్.ఎం. రమణారెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దొంగ చేతికే తాళాలు..

### కేజీబీవీ టెండర్లలో దోచుకున్న వారికే మళ్ళీ పాలు సరఫరా టెండర్ - అధికారులపై వెల్లువెత్తుతున్న విమర్శలు



పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో డిసెంబర్ 31వ తేదీన జరిగిన కేజీబీవీ పాఠశాల వసతి గృహాలకు పౌష్టికాహారం అందించే టెండర్లలో అవినీతిపరులకే అధికారులు టెండర్లు కట్టబెట్టినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో అంగన్వాడీలకు పాలు, గుడ్లు సరఫరా చేస్తూ అవినీతికి పాల్పడిన ఓ వ్యక్తికి అధికారులు టెండర్ ఇచ్చారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యక్తిపై గతంలో కూడా పలు పేపర్లలో వార్తా కథనాలు వెలువడ్డాయని అన్నారు. ఇప్పుడు అదే వ్యక్తే మళ్లీ కేజీబీవీ పాఠశాలల వసతి గృహాలకు మాంసం సరఫరా చేసే టెండర్ దక్కించుకోవడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి.

**గతంలో జరిగిన సంఘటన :**

ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలకు ప్రతినెల పాలు, గుడ్లు పౌష్టికాహారం పంపిణీ చేస్తోంది. ఇందులో ఓ వ్యక్తి కాసులకు కక్కుర్తి పడి హిందూపురం పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు అరకొరగా పాలు సరఫరా చేసి ప్రైవేటుగా అమ్ముకొని సొమ్ము చేసుకున్నాడు. ఇదే విషయమై పలు ఆరోపణలు రావడంతో అప్పుడు సిడిపిఓను బాధ్యురాలిని చేసి ఆమెను సస్పెండ్ కూడా చేశారు. ఆ మొత్తాన్ని అధికారులు ఆ వ్యక్తి నుంచి ఇప్పటి వరకు రికవరీ చేయకపోవడం గమనార్హం.

**డీఈఓ వివరణ :**

పై విషయంపై జిల్లా విద్యాధికారి కిష్టప్పను వివరణ కోరగా తాను బాధ్యతలు కొత్తగా చేపట్టినట్టు తెలిపారు. ఈ విషయాలేవి తనకు తెలియవని తిరిగి పరిశీలిస్తామని సమాధానం ఇచ్చారు.



| 4 | Name of the Tenderer | Name of the Selected Firm | Item |
|---|---|---|---|
| 5 | SAVITRHI | SRI LAKSHMI VENKATESWARA ENTERPRISES KOVUR NAGAR, ANANTHAPURAMU MOBILE:8881059999 | MILK (80 ml boost+20ml ragi ; 50 ml lunch; 50 ml dinner) |
| 6 | DHARSHAN | RAGHAVENDA GROUPS, POLICE COMPLEX, ANANTHAPURAMU MOBILE:8179993273 | FRUITS |
| 7 | RAJA | GOPANNA RAJA, ALEKHA FUNCTION HALL, ANANTHAPURAMU MOBILE:9908829882 | VEGETABLES |
| 8 | | SRI LAKSHMI SREENIVASA GENERAL STORES, 3RD ROAD, ANANTHAPURAMU MOBILE:9059822331 | EGGS |
| 9 | NAGARAJU | SREE BEERALINGESWARA, D.No:26/4/1500, RTC, COLONY, HINDUPUR MOBILE:9949132918 | CHICKEN |
| 10 | | | |

**ప్రస్తుతం జరిగినది :**

ఈ క్రమంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో కేజీబీవీ పాఠశాలల వసతి గృహాలకు పౌష్టికాహారాన్ని సరఫరా చేసేందుకు టెండర్లను ఆహ్వానించారు. పాలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయలు, ప్రొవిజన్స్ సరఫరా కోసం పలువురు టెండర్లు వేశారు. ఇందులో కొన్ని టెండర్లు రిజెక్ట్ కాగా మరి కొంతమంది టెండర్ లో పాల్గొన్నారు. ఇందులో అధికారులు అనుభవం లేని కారణాన్ని చూపుతూ కొత్తవారికి అవకాశమే ఇవ్వలేదు. గతంలో హిందూపురంలో పాలు సరఫరాలో భారీగా అవినీతికి పాల్పడిన వ్యక్తికే మళ్లీ ఓ కాంట్రాక్టును కట్టబెట్టడంపై ప్రజలు మండిపడుతున్నారు. శనివారం మధ్యాహ్నం ఇదే విషయమై ఓ టెండర్ దారుడు మాట్లాడుతూ తనకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అధికారులు ఇచ్చిన పత్రికా ప్రకటన మేరకు సకాలంలో టెండర్కు దరఖాస్తు చేసుకున్నా అధికారులు కావాలనే తన దరఖాస్తులు రెండు రోజులు పక్కనపెట్టి కాంట్రాక్టు దక్కకుండా చేశారని వాపోయారు. అధికారులే ఇలా గతంలో అక్రమాలకు పాల్పడిన వ్యక్తికే కాంట్రాక్టు కట్టబెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఇదే విషయమై తాను న్యాయపోరాటం చేయనున్నట్లు తెలిపారు. 16 మంది టెండర్లు వేస్తే కొత్తవారిని అందరినీ బయటికి వెళ్లిపొందని అధికారులు చెప్పడం దుర్మార్గమన్నారు. అధికారులు కుమ్మక్కై అవినీతిపరులకే టెండర్లు కట్టబెట్టారని మండిపడ్డారు. హిందూపురం నియోజకవర్గంలో కూడా పౌష్టికాహారం సరఫరాలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

# విద్యుత్ చార్జీల పై ప్రజాభిప్రాయ సేకరణ

### 7,8,10 తేదీలలో డివిజన్ కేంద్రాలలో నిర్వహణ

### ప్రజలు తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చు

### విద్యుత్ శాఖ ఎస్ఈ కే. సంపత్ కుమార్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీలపై జనవరి 7, 8,10 తేదీలలో మూడు రోజులు పాటు ప్రజా అభిప్రాయం సేకరణ హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ కె. సంపత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీ సిపిడిసిఎల్, ఏపీ ఈపీడీసీఎల్ లు 2025బి 2026 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన ఆర్థిక అవశ్యకత, ధరలు, వీలింగ్ ధరలు, విద్యుత్ చార్జీల ప్రతిపాదనపై రాష్ట్రస్థాయిలో 7, 8 తేదీలలో విజయవాడలో ఏ కన్వెక్షన్ సెంటర్ విజయవాడలో వ్యక్తిగత హాజరు ఉదయం 10.00 గంటల నుండి నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు, మధ్యాహ్న 2.00 గంటల నుండి 4.30గంటల వరకు విడియో ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. 10న కర్నూలులో వ్యక్తిగత హాజరు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు విడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ వుంటుందని ఎస్ ఈ సంపత్ కుమార్ తెలిపారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ను అనంతపురము సర్కిల్ పరిధిలో అనంతపురము టౌన్ డివిజన్, కళ్యాణదుర్గం డివిజన్ ఆఫీసులో, కళ్యాణదుర్గం ఆపరేషన్ పరిధిలోని వినియోగదారులు, గుత్తి డివిజన్ ఆఫీసులో గుత్తి ఆపరేషన్ పరిధిలోని వినియోగదారులు, ముందుగా నమోదు చేసుకున్న ప్రజల తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చునని తెలిపారు.ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమమును ప్రజలు వీక్షించేందుకు వీలుగా వెబెలింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయబడుననీ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఎ.పి.ఇ.ఆర్.సి. చైర్మెన్ ఠాకూర్ రామసింగ్ , గౌరవ సభ్యులు పి. వెంకట రామరెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుననీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎ.పి.యస్.పి.డి.సి.యల్, చైర్మెన్ మేనెజింగ్ డైరెక్టరు కె.సంతోష్ రావు , సంబంధింత అధికారులు పాల్గొంటారని తెలిపారు. అవసరాన్ని పరిశీలించి తేదీలను పొడిగించవచ్చునని తెలిపారు. ఈ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో ఎవరైన విద్యుత్ వినియోగదారులు తమ అభ్యంతరములు తెలుపాలని, లేదా మీ దగ్గరలోని ఏ.ఇ.ఇ ఆఫీసు లో , లేక డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసులో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసులో, సర్కిల్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్ ఈ సంపత్ కుమార్ తెలియజేశారు.





# చదువు సమాజాన్ని మార్చే గొప్ప ఆయుధం

### పదో తరగతి ప్రజ్ఞ వికాసం నమూనా పరీక్ష విజయవంతం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చదువు సమాజాన్ని మార్చే గొప్ప ఆయుధమని, ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించి, చదువును ఆస్వాదించాలని యుటిఎఫ్ జిల్లా ఆడిటింగ్ సభ్యులు రాజశేఖర్, యుటిఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షులు ఉమాపతి, ట్రెజరర్ బండయ్య, ఇస్లాం భాష అన్నారు. పదో తరగతి చదివే విద్యార్థుల్లో పబ్లిక్ పరీక్షలు అంటే వారిలో ఉండే భయాన్ని పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్తంగా ప్రతి ఏడాది నమూనా ప్రజ్ఞా వికాసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఆదివారం యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి ప్రజ్ఞ వికాసం నమూనా పరీక్ష విజయవంతం కావడంతో వారు విలేకరులతో మాట్లాడారు. శ్రీ కరి బసవ రాజేంద్ర స్వాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజ్ఞా వికాసం పరీక్ష నిర్వహించగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయాందోళనతో చదువును మధ్యలోనే ఆపే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు కావలసింది నైపుణ్యత, తో పాటు శిక్షణ మాత్రమే అన్నారు. పదో తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఈ ప్రజ్ఞ వికాస పరీక్ష ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రపంచీకరణ విధానాలకు లోబడకుండా భవిష్యత్తు లక్ష్యసాధనకై కృషి చేయాలని, విద్యకు దూరమైన విద్యార్థులను గుర్తించి వారిని చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉండాలని సూచించారు. యుటిఎఫ్ వజ్రకరూర్ సీనియర్ నాయకులు వేణు మాట్లాడుతూ పరీక్షల్లో ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా ఏకదృష్టితో మంచి ఉత్తీర్ణత సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రస్తుతం మారుతున్న విద్యారంగంతో విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు పాలక ప్రభుత్వాలు చేపడుతున్నాయని, అటువంటి భ్రమలకు లోబడకుండా శాస్త్రీయ విద్యతో మెలగాలని అన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు మాట్లాడుతూ భారత విద్యార్థి సమాఖ్య విద్యార్థుల, విద్యారంగ సమస్యలతో పాటు వారి నైపుణ్యతను పెంచి, భవిష్యత్తు ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించే విధంగా ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర ఉద్యమ నాయకుల జీవిత చరిత్రలను ఆదర్శంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోము, మండల అధ్యక్ష కార్యదర్శులు నందు, హరుణ్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

### శేషాచలం పేరుతో వుండే అరుదైన, అంతరించి పోయే ప్రమాదంలో వున్న మొక్క సంరక్షణ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణంలో వుండే శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో శేషాచలం పేరుతో వుండే అరుదైన అంతరిం చిపోయే ప్రమాదంలో వున్న సైకస్ జాతికి చెందిన సైకస్ శేషాచలమెన్సిస్. ఇది సైకడేసి కుటుంబానకి చెందినది. ఈ అరుదైన మొక్కను తిరుపతి జిల్లాలో వున్న భాకారపేట అడవుల్లో సేకరించి తీసుకొని వచ్చి శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో వున్న రేర్, ఎండమిక్ మరియు థ్రెట్ఎండ్ కి సంబందించిన బ్లాక్ లో ఇలాంటి మొక్కలను సంరక్షిస్తున్నారు. ఈ మొక్క వివృత బీజాలకు సంబందించినది. ఇది అడవుల్లో 200 నుండి 600 మీటర్లు ఎత్తులో వుండే ప్రదేశాల్లో పెరుగుతుంది. ఈ జాతి మొక్కల సంతతి చాలా తక్కువగా వున్నందున ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐ యుసిఎన్) వారు దీన్ని క్రిటికల్ ఎండేంజర్డ్ కేటగిరీ లో ఉంచారు. కావున ఇలాంటి మొక్కలు రాబోవు రోజుల్లో కనుమరుగయ్యే అవకాశం ఉంది. కావున వీటిని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి, అదే కళాశాలలో పర్యావరణ శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్. ఎల్. నాగిరెడ్డి తెలియజేశారు.



### వేడుకగా సత్యసాయి బాబా

# శతజయంతి ఉత్సవాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు వేడుకగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం స్థానిక భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అవతార ప్రకటన దివ్య క్షేత్రంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో త్రయంబక రుద్ర పారాయణం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఓంకారము, సాయి గాయత్రి, జ్యోతి ప్రజ్వలన, గణపతి ప్రార్ధన, అనంతరం నమకం పారాయణ కార్యక్రమాలు చేపట్టారు. తదుపరి చమకం, దుర్గా సూక్తం పఠనం, తదనంతరం మహా మంగళహారతి, ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డి. రామాంజనేయులు, మహిళలు, బాల వికాస్ విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న సోమలాపురం ఎంపిటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** తెదేపా సీనియర్ నాయకుడు హీరేహాళ్ కు చెందిన నాగల్లి రాజు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆదివారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి జనసేన పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ , కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మంజునాథ్ గౌడ, సోమలాపురం ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున, చెర్లోపల్లి మల్లికార్జున గౌడ్, నాగలాపురం మల్లీ గౌడ, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గురుకుల స్థలదాతకు ఘన సన్మానం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల సొంత భవనంకోసం స్థలాన్ని ఇచ్చిన స్థలదాత పాముర్తిగంగమ్మ ఆమె కుమారుడు శరత్ బాబు లను ఆదివారం అనేకమంది గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో స్థానిక ఎస్సీహాస్టల్ పాతభవనంలో కొనసాగుతున్న జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల సొంతభవనానికి నిధులు ఉన్న స్థల సమస్యతో భవన నిర్మాణం పనులు జరగలేదు. మండల కేంద్రానికి చెందిన పాముర్తి తిమ్మారెడ్డి భార్య గంగమ్మ ఆమె కుమారుడు శరత్ బాబులు ఐదు ఎకరాల తనస్వంత భూమిని గురుకుల పాఠశాల స్వంత భవనల నిర్మాణం కోసం ఉచితంగాఅందించారు.దీంతో ప్రభుత్వం త్వరలోనే ఈ భూమిలో గురుకుల పాఠశాల సొంతభను నిర్మాణం పనులు చేపట్టనుది. పేదవిద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకొనేందు ఏర్పాటైన గురుకుల పాఠశాలకు మంచి హృదయంతో ఐదుఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చినందుకు గ్రామానికి చెందిన వివిధ కులాల ప్రజలు గంగమ్మను ఆమె కుమారుడు శరత్ ను దుశ్యాలవ పూలమాలల తో ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థుల కోసం మీరు చేసిన సహాయాన్ని ఎవరూ మరువలేనిది. ఎంతోమంది విద్యార్థుల జీవితాలు ఉన్నత స్థాయిలో చదువుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండ్లి చెరువు చైర్మన్ రామ్మూర్తి నాయుడు, మాజీ సర్పంచ్ పెద్దనరసింహప్ప, మాజీ కోఆప్షన్ తాహిర్ బాషా, హైస్కూల్ కమిటీ చేర్మెన్ మలిశెట్టి రాంబాబు, టీడీపీ సీనియర్ నాయకులు మల్లికార్జున, బసప్ప, వైబి ఓబయ్య, ఎస్విజి బోర్వెల్ అధినేత లక్ష్మణమూర్తి, రంగనాథ్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శ్రీ అనంతేశ్వరి అనంతేశ్వరస్మి వారి దేవస్థానం శివబాల యోగి మహరాజ్ వారి ఆశ్రమం నందు సుబ్రహ్మణ్య షష్టి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పుష్య మాసం షష్ఠి సందర్భంగా తలుపుల కుటుంబ సభ్యులు గత 25 సంవత్సరముల నుంచి కీ.శే.తలుపుల లలితమ్మ, కీ .శే.తలుపుల వెంకయ్య ల కుమారులు వారసత్వంగా తలుపుల నాగేంద్ర సరోజమ్మ టీ. త్రివేణి, మల్లికార్జున గుప్త, సరళ సుబ్రహ్మణ్యం లక్ష్మీ,. ఉపేంద్ర.లు గత 25 సంవత్సరాల నుంచి దేవ స్థానముకు విచ్చేసి షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని దేవరాజు తెలిపారు. ఆలయంలో మూలవిరాట్యులకు విశేష అభిషేకాలను నిర్వహించారు. కోలాటాలు నృత్యాలతో స్వామి వారి ఉత్సవ మూర్తిని పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి నూరు మంది కుటుంబ సభ్యులు కలసి ఈ పూజలో పాల్గొన్నారు.భక్తుల స్వహస్తాలతో శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి పంచామృత అభిషేకం, పుష్పాలతో అర్చన, మహా మంగళహారతి నిర్వహించినారు. తదుపరి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాగల్లి వెంకటేసులు ( నాగల్లి రాజు )

### హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీవాసులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్గా తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు, నాగల్లి వెంకటేశులు( నాగల్లి రాజు ) ప్రమాణ స్వీకారం ఆదివారం విజయవాడలోనే ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, మండల వ్యాప్తంగా తమ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు విజయవాడకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు కాదలూరు మోహన్ రెడ్డి , సోమలాపురం శంకర్, తిప్పేస్వామి, తాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి వద్ద పేదలకు, ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం లో విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు లీలావతి, వారి భర్త కీర్తిశేషులు ముదిరెడ్డి సుబ్బిరెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమమునకు, వారి కుమార్తెలు మౌనిక, రాధిక వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు మొత్తం 150 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి,, కిష్టప్ప, నల్లప్ప, లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత.. అనంత వెంకటరెడ్డి





▸▸ మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అహుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్‌గౌడ్, రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీసాల రంగన్న తదితరులు మాట్లాడారు. ప్రజల కష్టాలు, రైతాంగ సమస్యల పరిష్కారానికి అనంతవెంకటరెడ్డిచూపిన చొరవ, చేసిన కృషి మరువలేనిదన్నారు.

అనంత వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా రాజకీయ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా అనంత వెంకటరెడ్డి పని చేశారని.. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాలో కరువు నివారణ కోసం డీపీఏపీ పథకంను తీసుకొచ్చారని తెలిపారు. రాజకీయాల్లో వివాద రహితుడిగా ఉండడం చాలా అరుదని, కానీ అలాంటి ఘనతను అనంత వెంకటరెడ్డి సొంతం చేసుకున్నారన్నారు.

ఈతరం రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయులని అన్నారు. హంద్రీనీవా తీసుకురావడా నికి కృషి చేశారని, అందుకే వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం కాగానే హంద్రీనీవా కు అనంత వెంకటరెడ్డి పేరును పెట్టారని గుర్తు చేశారు. అనంత వెంకటరెడ్డి నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. ఫ్యాక్షన్ భయంకరంగా ఉన్న రోజుల్లో కూడా వాటి జోలికి వెళ్లకుండా, ప్రోత్సహించకుండా శాంతిభద్రతల కు సహకరిస్తూ రాజకీయాలు చేశారన్నారు. జిల్లాకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ గుర్తుంటాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రాంత ప్రయోజనాల కోసం అనంత వెంకటరెడ్డి పాటుపడ్డారన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యమాలను పరిచయం చేసిన వారిలో అనంత వెంకటరెడ్డి కూడా ఒకరని తెలిపారు.

సుదీర్ఘ రాజకీయ జీవితంలో నీతినిజాయతీకి తన తండ్రి అనంత వెంకటరెడ్డి కట్టుబడి ఉన్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధేయవాదంతో ముందుకెళ్లారని, ఆయన బాటలోనే తానూ నడుస్తున్నానని చెప్పారు. నీతి, నిజాయతీతో ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగితే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతామన్నారు. తన తండ్రి స్ఫూర్తితో, ఆయన ఆశయాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.







## ప్రసాదూ ఆరు నెలల్లోనే

# అభివృద్ధి అదుర్స్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతలో పలుచోట్ల ఆగిన పనులకు మోక్షం అనంతపురం అర్బన్ పరిధిలోని నగరంతోపాటు రుద్రంపేట, రాజీవ్ కాలనీ, నారాయణపురం పంచాయతీ లలో కూడా పలుచోట్ల గత ప్రభుత్వంలో ఆగిన పనులకు మోక్షం కలిగించాడని చెప్పవచ్చు. అది ఎస్ బి ఐ శ్రీనగర్ కాలనీ రోడ్లు కావచ్చు, పలు చోట్ల డ్రైనేజ్ సిస్టం కావచ్చు. అర్బన్ ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజా ఆశీస్సులతో కూటమికి మంచి పేరు పళ్ళు ఉన్న చెట్లకే రాళ్ల దెబ్బలు అన్నట్లుగా పనిచేసే వారికే అడ్డంకులు సవాలక్ష అని అనంత అర్బన్ రాజకీయాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. అర్బన్ ఎమ్మెల్యేగా ప్రసాద్ అర్బన్ ప్రజలకు కొత్తవారే అయినప్పటికీ తెదేపా అధిష్టాన నమ్మకాన్ని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎక్కడా దుర్వినియోగం చేయకుండా కుటుంబ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు ఎప్పటికప్పుడు వివాదాలకు దూరంగా కృషి చేస్తున్నారని తెలుస్తుంది. అయితే ఆయన చేస్తున్న మంచి పనులపై కూడా విష ప్రచారం చేస్తున్న వారిపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు ఆయన అభిమానులు.

# పని ఒత్తిడితో నలిగిపోతున్న నారీమణులు



**ఆర్డీవో కార్యాలయంలో రాత్రి 8 గంటలైనా మహిళ సిబ్బంది విధులు నిర్వహించాల్సిందే**

**కసువు నూకుతూ బాత్రూంలు కడుగుతూ అధికారులు తిన్న ప్లేట్లను శుభ్రం చేస్తున్న సబార్డినేట్లు**

**రాత్రి పూట ఆర్డీవో కార్యాలయంలోనే పడుకుంటున్నా ఏవో భూషణం**

**సబార్డినేట్లు ఎవరైనా ఏవోను ప్రశ్నిస్తే బదిలీతో సమాధానం**



**ఆదివారాలు పండగ సెలవులు వచ్చినా ఎవరైనా ఒకరు సబార్డినేట్లు ఉండాల్సిందే**

**అవినీతి ఆరోపణలతో గత ఆర్డీవో ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగిని తొలగించినా మరి తిరిగి విధుల్లో చేరిక**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఒకవైపు ఆర్థిక భారం మరోవైపు కుటుంబ బాధ్యత వల్ల చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ ఎన్నో అవస్థలు పడుతున్న నారీమణులు ఎందరో... అలాంటి చిన్నస్థాయి మహిళా సిబ్బంది పట్ల దయ చూపించి పని ఒత్తిడి తగ్గించి ఆదుకోవాల్సిన అధికారులే పని భారం కల్పిస్తున్నారు. దాంతో మహిళ సిబ్బంది ఎవరికి చెప్పుకోలేక ఉన్న చిన్న ఉద్యోగాన్ని వదులుకోలేక తమలో తామే కృంగిపోతూ నలిగిపోతున్నారు.

### ఆ అధికారి రాత్రి పూట ఇక్కడే బస

గుంతకల్లు పట్టణంలోనే ఆర్డీవో కార్యాలయంలో గతంలో నలుగురు సబార్డినేట్లు ఉండేవారు అయితే అందులో ఒక వ్యక్తి ఏవోను విధుల పట్ల ప్రశ్నించడంతో అతనిని ఇతర మండలానికి డిప్టేషన్ పై పంపించాడు. ప్రస్తుతం ముగ్గురు మహిళా సభార్డినేట్లు ఉన్నారు. వారి డ్యూటీ ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 5 గంటల వరకు ఉండాలని నిబంధన. కానీ అధికారులు పని ఉంది అంటూ వారితో రాత్రి 8 గంటల వరకు పనులు చేయించుకుంటున్నారు. ఏదైనా నెలలో కొన్ని రోజులు పని ఎక్కువ ఉంది అంటూ పనులు చేయించుకుంటే తప్పులేదు అంతేకానీ ప్రతిరోజు ఈ విధంగానే చేయించుకుంటున్నారు. అంతేకాకుండా కార్యాలయంలోనే గదులలోను మరియు బయట ప్రాంతంలో కసువులు నూకుతూ, అధికారుల బాత్రూంలు కడుగుతూ, అధికారుల తిన్న ప్లేట్లను శుభ్రం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కార్యాలయంలో ఉండే ఏవో పని ముగిసినాక ఇంటికి వెళ్లకుండా కార్యాలయంలోనే ఒక గదిలో నివాసం ఉంటున్నాడు. ఎన్ని పనులు ఉన్నా అవి ముగించుకొని తిరిగి ఇళ్లకు వెళ్లే అధికారులను చూసి ఉంటాము కానీ ఇక్కడ మాత్రం పూర్తిగా వ్యతిరేకం.

**పని ఎక్కువగా ఉండటం వల్ల కార్యాలయంలో ఉంటున్నాను**

**- ఏఓ భూషణం**

కార్యాలయంలో పనులు ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే రాత్రిపూట ఉంటున్నాను మిగిలిన రోజులు ఇంటికి వెళు తున్నాను. కార్యాలయంలో స్వీపర్ లేకపోవడంతో సబార్డినేట్లతో పనులు చేయించుకుంటున్నాం. ఔట్సోర్సింగ్ సిబ్బంది తహసిల్దారు కార్యాలయంలో చేరడం గురించి నాకు తెలియదు.

### అప్పుడు తొలగించారు... ఇప్పుడు చేర్చుకున్నారు :

ఆర్డీవో కార్యాలయంలోనే గత ఆర్డీవో వాకా శ్రీనివాసరెడ్డి దగ్గర అవుట్సోర్సింగ్ కింద ఒక వ్యక్తి పనిచేసేవాడు. అప్పుడు అతనిపై అవినీతి ఆరోపణలు రావడంతో అతడిని గత ఆర్డీవో విధుల నుంచి తొలగించాడు. అయితే ఆర్డీవో వెళ్ళిన కొన్ని రోజులకు మళ్లీ అతడిని తిరిగి తహసిల్దారు కార్యాలయంలో ఔట్సోర్సింగ్ కింద విధుల్లో చేర్చుకున్నారు.

దీనిపై పూర్తి సమాచారం రాబోయే కథనంలో...

## కేంద్ర సహాయ మంత్రిని ఘనంగా సత్కరించిన టిడిపి నాయకులు..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర రైల్వే మరియు జలశక్తి శాఖ సహాయ మంత్రి సోమన్నను ఆదివారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం నాయకులు జయ ప్రకాష్, ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు రాజీవ్, విజయ్ ఆయనకు శాలవ పూలమాలతో ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయనకు తేనీటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి.కె పార్థసారథి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు సామకోటి ఆదినారాయణ, తదితరులు ఉన్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో బెంగళూరుకు ప్రత్యేక రైల్లో బయలుదేరిన కేంద్రమంత్రికి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్లో ఘనంగా వీడ్కోలు పలికారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల పల్లెనిద్ర



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. సమస్యలు తీవ్రం కాకుండా మొగ్గ దశలో తుంచేసేలా చర్యలు తీసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని... ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలు %ఽ% సైబర్ మోసాలు గురించి అవగాహన చేశారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

### – ఘనంగా స్వాగతం పలికిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ , ఆలయ ఈఓ అధికారి



మడకశిర, మేజర్ న్యూస్ : ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆదివారం ఎమ్మెల్యే మరియు టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ .రాజు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా ఆయనను స్థానిక పూతలపట్టు శాసనసభ్యులు కె.మురళీ మోహన్ మరియు ప్రధాన అర్చకులు కలిసి ఆయనకు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయ అర్చకులతో వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి హారతి, తీర్థ ప్రసాదాలను అందించారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆయనకు ఆలయ ఈఓ అధికారి వినాయక స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వెంకటప్ప, దరూర్ ఓబుల నాయుడు, నాగరాజు, ఆది నరసింహులు, శ్రీనివాసులు, గణేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మూడు పతకాలను కైవసం చేసుకున్న ఉపాధ్యాయుడు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించిన అథ్లెటిక్స్ సెలెక్షన్స్ లో హనుమంతు మూడు పథకాలను కైవసం చేసుకున్నారు. బుక్కపట్నం మండలం, పాము దుర్తి ప్రాథమిక పాఠశాల,లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు హనుమంతు నోరు మీటర్ల రన్నింగ్ లో జిల్లా స్థాయిలో 40ం విభాగం లో బంగారు పథకం, 800%ఎ% విభాగం లో కాంస్య పథకం,షార్ట్ పుట్ లో రజత పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ వయసులో కూడా స్పోర్ట్స్ నందు ఆసక్తి చూపి ఆయన పథకాలను సాధించారనీ పలువురు కొనియాడారు. అనంతపురం పార్లమెంటు ఎంపీ ముఖ్య అతిథి గా హాజరైన అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మి నారాయణ , మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ %ఖ%. సుధాకర్ బాబు,యస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పలువురు ఉపాధ్యాయులు . ఆయనను అభినందించారు.

# ఈడిగలు రాజకీయ శక్తిగా ఎదగాలి..

### – ఈడిగల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి – బీసీ రమేష్‌గౌడ్, శివ సాయిబాబా స్వామీజీ
### – జిల్లా అధ్యక్షులుగా సురేంద్రకుమార్‌గౌడ్ ఎంపిక –రేణుకా యల్లమ్మ సొసైటీ అధ్యక్షులుగా నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈడిగలు రాజకీయ శక్తితో ఎదగాలని ముఖ్యఅథితులు పేర్కొన్నారు. అదేవిధంగా అభివృద్ధికి శక్తివం తుగా నూతన అధ్యక్షులు కృషి చేయాలని సూచించారు. ఆదివారం నగరంలోని రేణుకా యల్లమ్మ దేవాలయం, కళ్యాణ మండపం లో గౌడ/ఈడిగ సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షులుగా శెట్టిపల్లి సురేంద్ర కుమార్ గౌడ్, రేణుకా యల్లమ్మ ఎడ్యుకేషన్ సొసైటీ నూతన అధ్యక్షులుగా జె.నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీ కారోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా శ్రీ శివ సాయి బాబా స్వామీజీ, బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ హాజరయ్యారు. తొలుత రేణుకా యల్లమ్మ సొసైటీ నూతన అధ్యక్షులు జె.నాగేశ్వరరావు, 18 మంది సొసైటీ కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారోత్సవం చేయించారు. అలాగే ఉమ్మ డి అనంతపురం జిల్లా గౌడ, ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టిపల్లి సురేంద్ర కుమార్ గౌడ్‌తో ప్రమాణస్వీకారం చేయిం చారు. ఈ సందర్భంగా ముఖ్యఅథితులు మాట్లాడుతూ.. ఈడిగల సమస్యలు, అభివృద్ధికి మండల, జిల్లా స్థాయి కమిటీలను కలుపుకుని అభివృద్ధికి పాటుపడుతామన్నారు. ఈడిగ కుల బాంధవుల తో సలహాలు సూచనలు తీసుకుని ఈడిగల సంక్షమానికి కృషి చేయాల ని, రేణుకా యల్లమ్మ గుడి అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు.

### రేణుకా యల్లమ్మ సొసైటీ నూతన కార్యవర్గం ఎంపిక

అనంతపురం జిల్లా గౌడ్/ఈడిగ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సురేంద్ర కుమార్ గౌడ్, శ్రీ రేణుకాయల్లమ్మ సోషియల్, ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులుగా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సోమలదొడ్డి ఎస్.మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా ఎస్.హరిబాబు గౌడ్, కోశాధికారిగా జి.స్వరూప్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా ఈ.రామ్మోహన్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఈ.రమేష్‌గౌడ్, ఈ.రాఘవేంద్ర, వై.అమర్‌నాథ్ గౌడ్, బి.ఈశ్వరయ్య, ఈ.రామస్వామి, ఈ.హరికృష్ణ, వై.చంద్రాయుడు, ఎన్.శివయ్య, జీపీ కుల్లాయప్ప, ఎన్.చంద్రశేఖర్, పి.వీరాంజనేయులు, ఎస్.శ్రీనివాసులు, జి.రమణ, జక్కల నరసింహ, బి.ఆదినారాయణ, పి.రామగౌడ్, ఈ.సూరి గౌడ్, కె.శ్రీనివాసులు 18 మంది సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన శెట్టిపల్లి సురేంద్ర కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరై తనను ఆశీర్వదించిన ఈడిగ, గౌడ కుల బాంధవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి ఈడిగ, గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు బి.ఆదినారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు నాయనపల్లి రాజు, గౌరవ సలహా సభ్యులుగా బీసీ రమేష్ గౌడ్, ఎస్.కుల్లాయిస్వామి, పి.నాగేంద్రప్రసాద్, డిజ్కె చంద్ర గౌడ్, ఆహ్వాన సభ్యులుగా అనంతపురం నగర కల్లు సొసైటీ అధ్యక్షులు జి.రఘురామయ్య, కార్యదర్శి ఈ నారాయణస్వామి, బలరాం, గౌడ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఈ.విశ్వనాథ, కార్యదర్శి ఎస్.మనోహర్, జి.రవీంద్ర, డి.శ్యాంసుందర్ గౌడ్ పాల్గొన్నారు.






## శింగనమల మండలంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారం జరిగేనా.?

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా పలు దీర్ఘకాలిక శాశ్వత సమస్యల పరిష్కారంనకు అధికారులు,ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. మండలంలోని ఎస్సీలకు ఉపాధి కల్పించే విధంగా వున్న రాచేపల్లి గ్రామం వద్ద వున్న లెదర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పలువురు ఎస్సీ సోదరులు కోరుతున్నారు. మండలంలోని సలకంచెరువుకి హెచ్.ఎల్.సి ద్వారా 5వ డిస్ట్రిబ్యూటర్ ద్వారా నీటి నింపి పంటలు పండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.శింగనమల మండలం నుండి అక్రమంగా తరలిపోతున్న ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం జరుగుతున్న అనంతపురం తాడిపత్రి సిక్స్ వే డబల్ లైన్ నుండి శింగనమలకు వచ్చేందుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.లేదంటే సిక్స్ వే రోడ్డుమీద నుండి వాహనాలు దాటుకునేటప్పుడు పెను ప్రమాదాలు జరిగే అవకాశం వుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా శింగనమల చెరువు మరవ పారుతున్నప్పుడు ఎటువంటి సమస్య లేకుండా చెరువు మరవ వద్ద పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.శింగనమల నుండి గార్లదిన్నె వరకు రెండు రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.శింగనమల నుండి తరిమెల వరకు డబల్ లైన్ రోడ్డు పనులు చేపట్టాలని కోరుతున్నారు.శింగనమల చెరువు మరవ పారుతున్నప్పుడు ఆ నీరు వృదా కాకుండా ఆ నీటిని సలకంచెరువుకు తీసుక పోయేలా కాలువ నిర్మాణం పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు. మండలంలోని అతి పవిత్రమైన శ్రీరుష్యశృంగ మహాముని కొండకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. శ్రీ గంపమల్లయ్య స్వామి కొండకు పూర్తిగా రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.మండల కేంద్రంలోని అతి పురాతనమైన మసూద్ స్వామి దర్గా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారీ. అదే విధంగా మండలంలో శివపురం గ్రామం వద్ద వెలసిన శ్రీ శివపురం పెద్దమ్మ తల్లి దేవాలయం అభివృద్ధితో పాటు అక్కడ మహిళల కోసం ప్రత్యేకమైన స్థానపు గదులు ఏర్పాటు చేయాలని భక్తాదులు కోరుతున్నారు. శింగనమల మండల కేంద్రంలో బాలికల కోసం ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ఎంపీసీ,బైపీసి గ్రూపులను ఎర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.





# వైభవంగా సుబ్రహ్మణ్యషష్టి పూజ, రథోత్సవం

**-పాల్గొన్న పరిటాలశ్రీరామ్, చిలకం మధుసూదనరెడ్డిలు**





**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎస్ఎల్వీ మార్కెట్ వీధిలో నాలుగకట్ట వద్ద సుబ్రమణ్యషష్టి పూజ, రథోత్సవవేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 5గంటల నుంచి 7గంటల వరకు మాత్రమే సుబ్రమణ్యేశ్వరస్వామికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణేశ్వర, నాగదేవతల రథోత్సవాన్ని వేలాది మంది భక్తుల నడుమ నిర్వహించారు. పాతబస్టాండ్ నుంచి తేరు వరకు రథాన్నిచభక్తులు లాగారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీచేశారు. రథోత్సవానికి హాజరైన పరిటాలశ్రీరామ్, చిలకం మధు: ధర్మవరం పట్టణంలోనిర్వహించిన సుబ్రమణేశ్వర స్వామి షష్టి, రథోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రథోత్సవంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్. జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం లాగిన రథోత్సవంలో పరిటాలశ్రీరామ్ కూడా భక్తులతో పాటు రథాన్ని లాగారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలచార్యులు కార్యదర్శి రమేష్ కోశాధికారి నాగేంద్రలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 56 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకోగా 32 మందిని ఆపరేషన్ కు ఎంపిక చేశారు. సందర్భంగా అధ్యక్షులు వేణుగోపాలచారులు మాట్లాడుతూ కంటి చూపు మందగించిన ప్రతి వ్యక్తికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వై ది శిబిరాన్ని నిర్వహిస్తూ వారి కంటిలో వెలుగును ప్రసాదించే కార్యక్రమానికి గత కొన్ని ఏండ్లుగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి ఆదివారం వైద్య శిబిరాలు నిర్వహించి ఆపరేషన్కు అర్హులను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు గూడూరు మోహన్ దాస్, చార్టర్ మెంబర్ పల్లె వేణుగోపాల్, గోసే రాధాకృష్ణ , వుట్టి ప్రసాద్, కృష్ణ మెటికల కుల్లాయప్ప, చందా నాగరాజు, రాజగోపాల్, పుట్లూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# చేనేత ఐక్య కులాల సన్మాన సభ విజయవంతం

**కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని శివానగర్లో గల శివాలయ ఆవరణంలో ఈనెల నాలుగవ తేదీన నిర్వహించిన చేనేత ఐక్య కులం అందరూ కలసి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సన్మాన సభను విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20రోజులుగా తాము ఈ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఎన్నో ప్రయాసాలను పడ్డామని, అందరి సహాయ సహకారాలతో సన్మాన మహాసభను విజయవంతం చేయడం పట్ల మాకెంతో సంతోషము, తృప్తిని ఇచ్చిందని తెలిపారు. దాదాపు 7కులాలకు పైగా వచ్చిన చేనేత కులాల వారికి, ఆంధ్రప్రదేశ్ నుండి దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి, వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన వారికి, నాయకులకు, చేనేత కార్మికులకు పేరుపేరునా తాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పత్రికాముఖంగా తెలిపారు. ఇక చేనేత పరిశ్రమను కాపాడుకునే దిశలో తాము అడుగు పెడతామని తెలిపారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేనేత సమస్యలపై చట్టసభల్లో మాట్లాడటానికి అవకాశం ఉందని, వారు కూడా ఐక్య చేనేత కులాలకు, చేనేత పరిశ్రమకు తప్పక న్యాయం చేస్తాానన్న ఆశాభావాన్ని కూడా వారు వ్యక్తం చేసినట్లు తెలిపారు. భారీ ఎత్తున ఈ సన్మాన మహాసభ విజయవంతం కావడం, మాకు పునాది లాంటిదని, ముమ్ముందు చేనేత సమస్యలపై నెలవారీగా అందరూ కూర్చొని చర్చించడం జరుగుతుందని తెలిపారు.

# జనసేన పార్టీలోకి 300 కుటుంబాలు చేరికలు

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో 300 మంది కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారిని ఆహ్వానిస్తూ, పార్టీ కండువా కప్పి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. డప్పులు మరియు వాయిద్యాలతో పూలవర్షం ను 28వ వార్డు ప్రజలు కురిపించారు. జనసేనలో చేరిన వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చిలక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన చేరడం జరిగిందని తెలిపారు. ఈ చేరికలు జనసేన పార్టీ వార్డు ఇన్చార్జ్ సరితల భాష ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతూ, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చినా ముందు ఉంటానని వారు స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.



# రైల్వే కేంద్ర మంత్రికి ఘన స్వాగతం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం లోని శేఖర్లపల్లి రైల్వే స్టేషన్ పరిశీలన పెనుకొండ రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి సోమన్న హాజరు కావడం ఆయనకు బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ ఇక్కడ రైల్వే స్టేషన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయాలని రైల్వే మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని తదితర విషయాలపై ఆయనకు వివరించడం జరిగింది.

# తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు..

**-ముఖ్యమంత్రిని అవమానిస్తే సహించము? ...టిడిపి నాయకులు**



**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను అవమానిస్తే సహించబోమని రామగిరి మండలం టిడిపి నాయకులు కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు ఎల్ శ్రీధర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం రామగిరి పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి చంద్రబాబు నాయుడు, కుటుంబ సభ్యులను అసభ్యంగా దూషించాడని లోకేష్ ను టార్గెట్ చేస్తామని బెదిరించాడని ఆరోపించారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్కు వినతి పత్రాన్ని అందజేశారు.॰ జయచంద్ర నాయుడు రఘు రాములు కుంటిమద్ది తెలుగు యువత బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ పేరు పెట్టాలి

**-కేంద్రమంత్రి సోమన్నకి వినతి పత్రం అందజేసిన పెనుగొండ నియోజకవర్గ బిజెపి నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలో నూతనంగా నిర్మించిన రైల్వే బ్రిడ్జినీ కేంద్ర రైల్వే మరియు జలశక్తి సహాయ మంత్రి వి. సోమన్న ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు జౌళి శాఖ మంత్రి ఏస్.సవితమ్మ, పుట్టపర్తి శాసనసభ సభ్యురాలు సింధూర రెడ్డి ,ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు, ఈ సందర్భంగా బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, పెనుగొండ స్థానిక నాయకులు మండల అధ్యక్షులు ఎల్ మమత, గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, డాక్టర్ గోపీనాథ్, పూల గంగాధర్, రామాంజనేయులు, రవి ముత్యాలమ్మ, సంజీవలక్ష్మి హరీష్ మారుతి, భద్రమ్మ తదితరులు పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు, అలాగే నూతనంగా భారీ ఎత్తున నిర్మించిన రైల్వే బ్రిడ్జికి మాజీ ప్రధాని కీర్తిశేషులు వాజ్పాయ్ పేరును ప్రకటించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

# శ్రీ త్రిలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి , జూనియర్ సివిల్ జడ్జి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణములోని పేట బసవన్న కట్ట వీధిలో గల శ్రీ త్రిలింగేశ్వర దేవాలయంలో నేడు సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు రాఘవ శర్మ జడ్జిలకు ఘన స్వాగతం పలుకుతూ వారి పేరిటన వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలను ఇరువురు జడ్జిలకు అందజేశారు. అతి పురాతమైన ఈ దేవాలయం యొక్క విశేషాలను అర్చకులు జడ్జిలకు తెలియజేశారు.

## ఇండియా ఫర్ ఇండియాకు రూ.10వేలు విరాళం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి మండలం లోని రూరల్ మొటుకుపల్లి వద్ద ఉన్న డెవలప్మెంట్ ట్రస్ట్ లో వున్న బధిరులు,దివ్యాంగులు పోషణ నిమిత్తం దుర్గం రత్నమ్మ వారి భర్త రామయ్య జ్ఞాపకార్థం ఆదివారం ఆర్.డి.టి సెక్టర్ టీం లీడర్ కేశవమూర్తికి రూ.10వేలు చెక్కును విరాళంగా రత్నమ్మ కుమార్తె టీచర్ క్రిష్ణవేణి, హరి మోహన్ దంపతులు అందజేశారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమానికి రత్న మ్మ పదివేలు విరాళం ఇస్తుండడం జరుగుతోంది. ఇండియా ఫర్ ఇండియా కు జీతంలో కూడా నెల, నెల మినహాయింపులు చేయించుకుంటున్నా మని హరి మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది మధుసూదన్, వరలక్ష్మీ, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తమ సంస్థకు ప్రతి ఏటా పదివేల రూపాయలు అందిస్తున్న రత్నమ్మకు రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప భక్తులకు కానిస్టేబుల్ అన్నదానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో ఆదివారం పోలీస్ కానిస్టేబుల్ ఈశ్వర్ కుటుంబ సభ్యుల తో కలిసి అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు, గురుస్వామి పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఆలయంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహానికి అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణతో ధూపదీప నైవేద్యాలు,కర్పూర హారతి నీరాజనాలు సమర్పించారు.ఆదివారం 50వ రోజు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానంలో కానిస్టేబుల్ ఈశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం ఆవరణలో 65 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారన్నారు.గత రెండు రోజులుగా శుక్రవారం, శనివారం అయ్యప్ప భక్తులకు ఆలయ సేవకులు, మామిళ్ళకుంట్లపల్లికి చెందిన సోమగుట్ట నరసింహారెడ్డి దాతలు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు.

## వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో అన్నదానం



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధా శ్రమం లో ఆదివారం దిగువ అచ్చంపల్లి గ్రామానికి చెందిన నంజుండ వాణిశ్రీ దంపతుల కూతురు రష్మిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా తొలు తగా వారు కేక్ ను కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో భాగంగా దంపతులు వృద్ధులకు అన్నం వడ్డించి పెట్టారు. ఈ కార్యక్రమం లో వెంకటేశ్వర వృద్ధాశ్రమం అధ్యక్షులు తిమ్మారెడ్డి, నంజుండ వాణిశ్రీ దంపతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు. .

## వడ్డే ఓబన్న సంక్షిప్త చరిత్ర పుస్తకావిష్కరణ

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాల నందు ఆదివారం బత్తల గంగరాజు రచించిన వడ్డే ఓబన్న సంక్షిప్త చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.సీనియర్ పాత్రికేయులు జయరామి రెడ్డి,వక్తల సమక్షంలో పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు ఖాద్రీ వడ్డెర నాయకులు సంపంగి గోవర్ధన్, పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు,రేనాటి వీరుడు వడ్డే ఓబన్న సంక్షిప్త చరిత్ర ను రాయడం గర్వకారణం అని తెలిపారు. కదిరిలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని నెలకొల్పడము గర్వకారణం అని, ఈ ఓబన్న చరిత్రను పుస్తక రూపంలో అందించడం చాలా గొప్ప విషయమని పుస్తక రచయిత అయిన బత్తుల గంగరాజును కొనియాడారు. వడ్డే ఓబన్న చేసిన త్యాగాలు, పోరాటాలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పుస్తక రచయిత ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఖాద్రీ వడ్డెర సంఘం అధ్యక్షుడు దాబా గంగయ్య, సీనియర్ నాయకులు సైదాపురం రమణ, ఉపాధ్యక్షులు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి సంపంగి గోవర్ధన్,బత్తల నారాయణ ప్రసాద్, జైనుల్లా, త్రిలోక్, ఆర్. టి. సి వడ్డెర నాయకులు రమణ, ఆదినారాయణ,ఉత్తప్ప, శ్రీనివాసులు, ఆంజనేయులు, బాల పాల చంద్ర, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఇంటర్ చదువుతున్న విద్యార్థుల కోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం పేద విద్యార్థులకు ఎంతో పరిపుష్టి కరంగా ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక జూనియర్ కళాశాల లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటర్ విద్యార్థుల కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని పేర్కొన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ రంగనా యకులు, మండల అభివృద్ధి అధికారి ఇన్చార్జ్ రాబర్ట్ విల్సన్, మండ ల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ నరేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, నల్లమాడ గ్రామ సర్పంచ్ రమావత్ భారతి, పలువురు తెదేపా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గతంలో ఎన్నో కాలేజీలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం లేకపోవడం చేత చాలామంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినే వారు కాదని, సాయంత్రం ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు పెట్టిన అన్నం తిని చదువుకునే వారు మరి నేడు ప్రభుత్వాలు మంచి విద్య భోజనంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించి ముందు కు వెళ్లడానికి అన్ని అవకాశాలను విద్యార్థులకు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకు కాలేజీలకు ఆధ్యాప కులకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొంది స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, జిల్లా ప్రధాన కార్యదర్శి బుట్టి నాగభూషణం, నాయుడు, అబ్బాస్ ఖాన్, సలాం ఖాన్, శ్రీరాములు, అరవింద్, జూనియర్ కాలేజీ అధ్యాపకులు, గౌరీ, ఖలందర్, నారాయణ స్వామి, చలపతి, రాజశేఖర్, ఆంజనేయులు, రమేష్ బాబు, అరిఫ్ అలీ, విశ్వనాథ్, పురుషోత్తం రెడ్డి, శివశంకర్, భారతి, లక్ష్మీదేవి, మండల రిసోర్స్ పర్సన్ హరి తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల గౌరవాధ్యక్షుడిగా పవన్ కుమార్‌రెడ్డి



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణం లోని ఆర్టిసి డిపో నందు ఏర్పాటు చేసుకున్న ఏపిఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల గౌరవా ధ్యక్షుడిగా తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి, వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డిని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యాలయం లో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 75 ఏళ్లు పూర్తి నిండిన సీనియర్లకు డైమండ్ జూబ్లీ సందర్భముగా 8 మందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దహన క్రియల ఖర్చులకై విశ్రాంత ఉద్యోగుల సంఘం ఇస్తున్న రూ.5000లు అదనంగా తాను సొంతం గా రూ.5000 లతో కలిపి రూ.10,000లు ఇస్తామని ప్రకటిం చారు. ఫించన్ సౌకర్యం లేని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి తెల్లరేషన్ కార్డు, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవలు, రూ.4000 ఫించన్ ఇప్పించేందుకు కృషి చేయగలనని, ప్రభుత్వం లో విలీనం అయిన తదుపరి ఏర్పడిన సమస్యలను రాష్ట్ర మంత్రి లోకేష్ కు విన్నవించి పరిష్కరించేందుకు కృషి చేయగలనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం సలహాదా ఎదు హరి మోహన్, కార్యదర్శి భాష, అధ్యక్షుడు గోపాలకృష్ణ, కోశాధికారి నరసింగరావు, ఎన్.ఎం.యు.ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.రమణ, అశ్వ ర్థమయ్య, రామచంద్ర, శ్రీనివాసులు, దాదాపు 100 మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పురంలో వైభవంగా ముగ్గులు పోటీలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో ఎంజీఎం క్రీడా మైదానంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఆధ్వర్యంలో సంతూర్ ముత్యాలముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్ కుమార్ బహుమతులు అందజేశారు. మొదటి విజేతకు రూ.6,000లు, రెండో విజేతకు రూ.4,000లు, మూడో విజేతకు రూ.3,000ల నగదు బహుమతి అందించారు. అదేవిధంగా పదిమందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీల్లో 468 మంది మహిళలు యువతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందివ్వడం ఎంతో అభినందనీయం అన్నారు. ముగ్గు వేయడంలో ఆరోగ్యంతో పాటు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. బేవనహళ్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ హిందూపురంకు సంక్రాంతి ముందుగా వచ్చినట్టు కన్నులు పండుగ గా ఉంది అన్నారు. మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల వచ్చే తరాలకు మన సంప్రదాయాలను వారికి చెప్పగలగతామన్నారు. సిఐలు ఆంజనేయులు జనార్ధన్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీఎస్ అనిల్ కుమార్, టిడిపి నాయకులు నాగరాజు, అరుణాచల్ రెడ్డి, అశ్వత్ రెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకం ప్రైవేటీకరణ చేయకండి

### - యథావిధిగా కొనసాగించండి - వైసీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణు రెడ్డి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పేదల ఆరోగ్యం కోసం మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల కు మేలు చేసిందని ఎంతోమంది పేదల ప్రాణాలను నిలిపిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వైఎస్ఆర్పిపి ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షల నుండి రూ.25లక్షల వరకు వైద్య ఖర్చులకు ఆరోగ్యశ్రీ పెంచారని అన్నారు. ఎంతోమంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ది పొంది దీర్ఘాయుష్మంతుయ్యా రని పేర్కొన్నారు. అలాంటి ఆరోగ్య శ్రీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకొని అభయ కార్డ్ ప్రవేశపెట్టి పేదలకు రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. అలాంటి పథకాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఆరోగ్య శ్రీ పథకాన్ని నీరు కారుస్తూ ప్రైవేటు భీమా కంపెనీలకు మేలు జరిగే విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని నీరుగారిస్తున్నారని ప్రజలకు మంచి జరిగే పథకాలను ఇలా కనుమరుగు చేసే విధంగా కాకుండా ప్రజలకు మరింత సేవ చేసేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు రావాలని హిందూపురం వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి కోరారు.

# ఆసుపత్రి అభివృద్ధి మరిచారు..

## - ఆసుపత్రి అభివృద్ధి సమావేశం ఏడాదిన్నరగా జరగలేదు..

## - కుంటి సాకులతో సరిపెడుతున్నారు - ఆసుపత్రి అభివృద్ధికి అడ్డంకులు ఎవరు?

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కేంద్రంలో ఉన్న ఏకైక ప్రధాన ఆసుపత్రి అభివృద్ధిని ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు మరిచిపోయారు. ఆసుపత్రి అభివృద్ధి సాధించాలంటే అభివృద్ధి కమిటీ సమావేశాన్ని తూచా తప్పకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా సమావేశాన్ని నిర్వహించాలి. కానీ ఏడాదిన్నర గడుస్తున్న ఆ ఊసే ఎత్తడం లేదు. అభివృద్ధికి అడ్డంకిగా మారిన వ్యవహారం ప్రతిరోజు చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి కమిటీలో ఎలాంటి చర్చ కొనసాగించకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిధులను మాత్రం ఇష్టానుసారంగా వాడేసుకుంటున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.




ఒక్క సమావేశం జరగలేదు. గతంలో జిల్లా అభివృద్ధి కమిటీ గతంలో జిల్లా కలెక్టర్ గ వ్యవహరించిన నాగలక్ష్మి అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాకు కలెక్టర్లు మారారే తప్ప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి సమావేశాన్ని మాత్రం నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అటు అభివృద్ధిని మరిచిన అధికారులు తమ సొంత ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా నిధులను దోచుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలో భాగంగా అనేక అంశాలను లేవనెత్తారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో ముందస్తులో ఉండాల్సిన అధికార యంత్రాంగం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. గతంలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు పరిస్థితి మాత్రం ఏ మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను నేటికీ అమలు చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**కుంటి సాకులతో సరి చేస్తున్నారు...**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం గడ్డి ఎందుకు ఎండలేదు అనే సామెతను తలపిస్తోంది. అభివృద్ధి కమిటీ సమావేశం ఎందుకు జరగలేదు అని ప్రశ్నిస్తే.......... వాటికి అధికార యంత్రాంగం చెప్పే కుంటి సాకులు అనేకమని చెప్పవచ్చు. వీరికి ఆసుపత్రి అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా ఉండడమే ప్రధాన కారణం అని విమర్శలు వినిపిస్తున్నాయి. వీటికి సంబంధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న అభి ృద్ధి కమిటీలోని సభ్యులను మార్చేందుకు ప్రస్తుతం ఉన్నవారు పట్టుబట్టారు. దీంతో ఈ అంశానికి సంబంధించి సభ్యుల ఎంపిక ప్రక్రియ గత ఆరు నెలల క్రితమే పూర్తయింది. వాటికి సంబంధించిన నివేదిక రాకపోవడంతో అది అలాగే అటకెక్కింది. దీంతోపాటు అనేక కుంటి సాకులను చెబుతూ అధికార యంత్రాంగం కాలాన్ని గడిపేస్తున్నారు. నిధుల దుర్వినియోగం పెద్ద ఎత్తున జరిగిందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి పకడ్బందీగా చర్యలు తీసుకొని ఆసుపత్రి నిధులను కేవలం ఆసుపత్రికి మాత్రమే వాడుకోవాలని నిబంధనలు ఉన్న వాటిని తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా నిధులను దోచారని విమర్శలు వినిపిస్తున్నాయి. వీటికి ఆయా ఉన్నతాధికారులు ప్రధాన అధికారులుగా వ్యవహరించి మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టారని విమర్శిస్తున్నారు. వీరికి ఆసుపత్రి అభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తమ విధానాలను మార్చుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## నేడు శింగనమలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### - శింగనమల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



శింగనమల,మేజర్ న్యూస్ : ఈనెల 06వ తేదీన అనగా నేడు శింగనమల లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శింగనమల నియోజకవర్గానికి సంబంధించి శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 06వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. శింగనమల నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీ సత్య సాయి బాబా మహా సమాధిని దర్శించుకున్న కేంద్రమంత్రి...



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** కేంద్ర రైల్వే శాఖ , జలశక్తి సహాయ మంత్రి వి.సోమన్న శ్రీ సత్యసాయిబాబా మహాసమాధి ని దర్శించుకున్నాను. ఆదివారం పెనుకొండ నుంచి ప్రత్యేక రైలు ద్వారా హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. రైల్వే స్టేషన్ నుంచి రహదారి మార్గం గుండా ప్రశాంతి నిలయం చేరుకున్నారు. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో కేంద్ర సహాయమంత్రికి శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టి ఆర్జె రత్నాకర్ స్వాగతం పలికారు. కేంద్ర మంత్రితో పాటు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు సత్య సాయి బాబా మహా సమాధిని దర్శించుకున్నారు.

### రైల్వే అండర్ బ్రిడ్జిని రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా మార్చండి...

కొత్తచెరువు రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జిని రోడ్డు ఓవర్ బ్రిడ్జి గా మార్చాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న కు వినతిపత్రం అందజేశారు. పెనుకొండ రోడ్డు ఓవర్ వంతెన ప్రారంభం సందర్భంగా కేంద్రమంత్రికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర లేఖను అందజేసి త్వరగా పనులు ప్రారంభం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అజయ్ శర్మ, అమితేష్ కుమార్, బెంగళూరు డివిజన్ రైల్వే మేనేజర్, అడిషనల్ రైల్వే మేనేజర్ తో పాటు రైల్వే విభాగాలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### నేను ఫ్లెక్సీలు, పాంప్లెట్ల లీడర్‌ను కాదు...

## జనం గుండెల్లో ఉండే నేతను!

### - మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : నేను ఫ్లెక్సీలు, పాంప్లెంట్లు లీడర్ ను కాదు, జనం గుండెల్లో ఉన్న నేతను ఉంటూ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏది పడితే అది పడుతూ ఏదేదో తనపై ఆరోపిస్తున్నారన్నారు. ఒకాయన నన్ను వైసీపీలోకి వెళ్లు అని చెబుతున్నారు. అసలు ఆయన ఎక్కడి నుంచి వచ్చారో చూసుకోవాలి. అధికారం ఉన్నప్పుడు కాదు లేనప్పుడు మాట్లాడు అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలపై జేసీ పరోక్షంగా స్పందించారు. గన్ మెన్లు, పదవులు శాశ్వతం కాదన్నారు.నాకు, నా కుమారుడికి గన్ మెన్లు అవసరం లేదని అన్నారు. నాపై విమర్శలు చేసిన వాళ్లంతా ఫ్లెక్సీ గాళ్లే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోసమే నేను టీడీపీలో ఉంటున్నా. లేదంటే నాకు పార్టీ అవసరమే లేదు అన్నారు. నాకు తాడిపత్రి ప్రజలే నా పార్టీ,ప్రజలే నన్ను కంటికి రెప్పలా చూసుకుంటారు అన్నారు. చంద్రబాబులో 0.5శాతమైన అభివృద్ధి సాధించడమే నా లక్ష్యం అన్నారు.రెండు సంవత్సరాలలో తాడిపత్రి అభివృద్ధి రూపురేఖలు మారుస్తానని అన్నారు. ప్రతి సమయము తాడిపత్రి అభివృద్ధి కోసం కేటాయిస్తా అన్నారు.నేను ఎవరికి వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని, ధైర్యంగా మాట్లాడి ధైర్యంగా ఉండటమే తన సిద్ధాంతం అన్నారు.

సినీనటి మాధవిలత ను క్షమాపణ కోరిన జేసీ ప్రభాకర్ రెడ్డి

న్యూ ఇయర్ వేడుకల్లో సినీనటి మాధవి లత జేసీ పార్కుకు వెళ్లకండి అంటూ చేసిన వీడియో వైరల్ అయింది. దీంతో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి నటిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సినీనటి మాధవీలతకు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి క్షమాపణ చెప్పారు. తాను ఆవేశంతో సినిమా నటి మాధవిలతపై ఆ పదం వాడడం తప్పేనన్నారు.వయస్సు, ఆవేశం కారణంగా తాను ఆమెను అనకూడని మాటలు మాట్లాడటం జరిగిందని, అందుకు ఆమెకు క్షమాపణలు చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు..

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో షష్టి వేడుకలు మోహన్ రెడ్డి కుమార్తె భార్గవి దంపతుల చేతుల మీదుగా పట్టు వస్త్రాల సమర్పించి అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. షష్టి సందర్భంగా పరిగి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు ఇతర రాష్ట్రాల నుండి కూడా విచ్చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో విచ్చేసిన భక్తులకు భార్గవి సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు.



# ఏపీకి అండగా కేంద్రం - కేంద్ర మంత్రి సోమన్న

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని రైల్వే శాఖ మంత్రి సోమన్న పేర్కొన్నారు ఆదివారం నియోజకవర్గంలోని పలు రైల్వే అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ రూ.33.5కోట్ల నిధుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి సోమన్న ముఖ్యులుగా హాజరయ్యారు. ఆయనకు మంత్రి సవితమ్మ ఎంపీపీ పార్థసారథి స్వాగతం పలికారు. సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం దోహదపడుతుందని అందులో భాగంగానే పెనుగొండ నియోజకవర్గంలో రైల్వే అండర్ బ్రిడ్జిలను ప్రారంభిస్తూ శాఖలపల్లి అండర్ బ్రిడ్జి ను కూడా కొద్ది కాలంలోనే ప్రారంభిస్తామని తెలియజేశారు. మంత్రి సవితమ్మ ఎంపీ పార్థసారథి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని వారిని అభినందించారు. రాష్ట్రం కూడా చంద్రబాబు నాయుడు సారత్యంలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని



వ్యక్తపరిచారు. ఈ ప్రాంతంలో రైల్వే పనుల పునరుద్ధరణ తదితర విషయాలపై ఇక్కడ కావాల్సిన ఏర్పాట్లపై పూర్తిగా తెలియజేశారని వీటన్నిటిని పరిష్కారం వైపు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బిజెపి జనసేన కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామ్రేడ్ రామకృష్ణారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం



**గుంతకల్లు అర్బన్, మేజర్‌న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ రామకృష్ణారెడ్డి అమరత్వం వర్ధిల్లాలి, భారత విప్లవ ఉద్యమంలో అమరులైన అసంఖ్య వీరులకు విప్లవ జోహార్లు, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామని, నూతన ప్రజాస్వామ్యక విప్లవం వర్ధిల్లాలి నినాదాలు చేయడం జరిగినది. తర్వాత సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, కర్నూలు జిల్లా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డి సుదీర్ఘకాలం విప్లవ ఉద్యమంలో పనిచేస్తూ పేదల, కార్మికుల పక్షాన నిలబడి పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించడం జరిగినది. ఈయన అనంతపురం పట్టణంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి 42 కాలనీలను ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. కార్మికులకు యూనియన్లు ఏర్పాటు చేసి ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాచ్యూటీని యాజమాన్యం నుండి ఇప్పించడంలో ముందు భాగాన నిలిచేవారు. నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు అధిక రేట్లు ఉండడంతో ప్రజలు కొనలేని పరిస్థితిలో ఉన్నారు. పేదలకు విద్య, వైద్యం అందని పరిస్థితిని ఉన్నది. రాయలసీమను, ఉత్తరాంధ్ర ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా అమరావతి ప్రాంతానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. పరిపాలనను, అభివృద్ధిని వికేంద్రీకరణ చేయకుండా రాయలసీమ ప్రాంతాన్ని ఎన్డీఏ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతున్నది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యొక్క వైఖరి వలన ప్రాంతాల మధ్య వైశ్యమ్యాలను సృష్టించడం జరుగుతున్నది. దీనికి వ్యతిరేకంగా రాయలసీమ ప్రాంత అభివృద్ధి, పరిపాలన వికేంద్రీకరణ కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిస్తున్నాము. ఇంకా ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి, జిలాన్, ఎర్రి స్వామి, దావీదు మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పట్టణ అధ్యక్షులు హనుమంతు, రఘు, భాష, షేక్షావలి, నారాయణ, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన
# పోరాటమే కమ్యూనిస్టుల లక్ష్యం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ**
**-ఘనంగా స్థూప ఆవిష్కరణ**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నాటి నుండి నీటి వరకు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు లేనని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు మండల పరిధిలోని బెస్తపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి మల్లికార్జునలో పాల్గొన్నారు. కళ్యాణదుర్గం సిపిఐ తాలూకా ప్రధాన కార్యదర్శి కే గోపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం కన్నా ముందు ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ నాటినుండి నీటిమట్టం పేద ప్రజల పక్షాన నిలబడి వాటి సమస్యల పరిష్కారంలో భాగంగా పోరాటాల నిర్వహిస్తున్నారు. నేటికీ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు అయిందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కమ్యూనిస్టు పార్టీకు పుట్టినిల్లుని కుందుర్తి మండలం లోని జన్మగుంపల బెస్తపల్లి మహంతపురం బసాపురం గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు వందలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచడం జరిగిందన్నారు. పేద ప్రజల ఆకలితో గెలవలాడుతున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీ సంగటి కేంద్రాలను గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకన్నగా నిలిచిందన్నారు ఎర్రజెండా పోరాట ఫలితంగా కొందుర్తిలో అనేక సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ వందో వార్షికోత్సవం సందర్భంగా బిస్తరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో సిపిఐ సీనియర్ నాయకులు, బడుగు,బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బీసీల,కోసం అనేక పోరాటాలు చేసిన రాష్ట్ర పార్టీకే గుర్తింపు తెచ్చింది కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు సాగుభూములు లేకపోవడంతో పెత్తందారుల దగ్గర వేలాదిఎకరాలు శివాయ సాగుభూములు ఆక్రమించుకొని బడుగు బలహీన వర్గాలతో వెటీ చాకిరి చేయిస్తూ పెత్తనం చలాయిస్తున్నారని గమనించిన భారత కమ్యూనిస్టు పార్టీ తొలి నాయకులు పెత్తందారులకు వ్యతిరేకంగా భూపోరాటాలుచేసి వేలాది ఎకరాల శివాయ సాగు భూములు సాగుభూములేని వారికి పంచడం జరిగినది. అంతేకాకుండా దేశస్వతంత్రం కోసం పోరాటంలో కూడా భారత కమ్యూనిస్టు పార్టీ తొలి నాయకులు పాల్గొన్నారు. కమ్యూనిస్టుపార్టీ తొలిరోజుల్లో నిషేధించిన అజ్ఞాతంలో ఉండి కమ్యూనిస్టు పార్టీ కోసం ఈ నియోజకవర్గం తొలి నాయకులు పాటుపడ్డారు. కావున భూపోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరజీవులకు జోహార్లు అర్పిచారు. ఈ కార్యక్రమంలో ఈఐటిసి రాష్ట్ర నేత రాజారెడ్డి జిల్లా నాయకులు సంజీవప్ప, శ్రీరాములు, వైఎల్ రామాంజనేయు, పెద్దయ్య, తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి, శ్రీరాములు, నాగేంద్ర, సిపిఐ మండల కార్యదర్శి శివలింగ మాజీ ఎంపీపీ గిరిజ స్థానిక సిపిఐ నాయకులు పీకే గోపాల్ అనేక మంది సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగే పల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయండి

**-కేంద్ర మంత్రికి వినతి**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కేంద్ర రైల్వే సహాయ, జలశక్తి శాఖ సహాయ మంత్రి సోమన్నకు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారథి మన పెనుకొండ రైల్వే ఫ్లయి ఓవర్ బ్రిడ్జ్ ని ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా మాగే చెరువు పంచాయతీ రంగేపల్లి రైల్వే స్టేషన్లో టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని అలాగే అన్ని పాసింజర్ రైళ్లు రిక్వెస్ట్ పైన కాకుండా పర్మినెంట్ గా ఆపాలని అలాగే రంగేపల్లి రైల్వే బ్రిడ్జి నుండి రంగేపల్లి రైల్వే స్టేషన్ వరకు సిసి రోడ్డు వేయాలని మాగే చెరువు పంచాయతీ సర్పంచ్ బి నరసింహులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆర్ వెంకటరమణ, కేంద్ర రైల్వే సహాయ శాఖ మంత్రి కి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు, చిన్న నరసింహులు, జనసేన నాగరాజ్, ఎస్ మూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలను ఇబ్బందులకు
# గురిచేస్తే కేసులు నమోదు చేస్తా

**-హిజ్రాలను హెచ్చరించిన వన్టౌన్ సీఐ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చాయని హద్దులు దాటితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తప్పని హిజ్రాలను వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం హిజ్రాలను స్టేషన్కు పిలిపించి హెచ్చరించారు. పట్టణ సమీపంలో బిక్షాటన చేస్తూ అభ్యకరంగా ప్రవరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చాయన్నారు. డబ్బులు ఇవ్వకుంటే ఇష్టానుసారం మాట్లాడమే కాకుండా అసభ్యకరంగా మాట్లాడుతున్నారని తిరిగి ఇది పునరావృతమైతే కేసు నమోలు చేస్తామని వారిని సీఐ హెచ్చరించారు.

## కేంద్ర మంత్రికి స్వాగతం
# పలికిన గోరంట్ల టిడిపి నాయకులు




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రైల్వే బ్రిడ్జి ప్రారంభోత్సవానికి విచ్చేసిన రైల్వే జలశక్తి సహాయ మంత్రి సోమన్నకు గోరంట్ల తేదేపా నాయకులు స్వాగతం పలికారు. పెనుకొండలో రూ.25కోట్లతో నూతనంగా రైల్వే బ్రిడ్జిని నిర్మించడం జరిగింది. దీనిని ప్రారంభించడానికి మంత్రి సోమన్నను విచ్చేయ వల్సిందిగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి కోరడం జరిగింది. దీంతో కేంద్ర మంత్రి సోమన్న పెనుకొండకు విచ్చేసి నూతనంగా నిర్మించిన రైల్వే బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు గోరంట్ల తెలుగుదేశం నాయకులు పూలమాలలతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచలు నరేశ్, నిడుమామిడి, వాల్మీకి సహకార కమిటీ సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, మనోహర్, నరసింహమూర్తితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సుబ్రహ్మణ్యర స్వామి షష్ఠి సందర్భంగా పరిగి మండలం పైడేటిలోని పురాతనమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో హిందూపురం వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డిఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులతో హిందూపురం ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేష్, ఎంపీపీ ప్రభు పాల్గొన్నారు.



# జాగ్రత్త.. రో..గాలులు వస్తున్నాయి

## శీతాకాలంలో ముసురుతున్న రోగాలు...

## హెూమియోలో అత్యుత్తమ వైద్య చికిత్సలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శీతాకాలంలో సంభవించే సాధారణ వ్యాధులు, ఇతర సమస్యలు శీతాకాలంలో చల్లటి గాలులు వణికిస్తాయి. చల్లటి అందమైన వాతావరణము ఎంతో ఆనందంగా ఉంటుంది. శీతాకాలంలో చలిగాలులు రావడంతో పాటు అనేక రకాల వ్యాధులను కూడా మోసుకొస్తున్నాయని సీనియర్ మోస్ట్ హెూమియోపతి ఫిజీషియన్. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతి ఫిజీషియన్స్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. ఆంధ్ర ప్రదేశ్. డాక్టర్ పోగుల కుమారయ్య అన్నారు. ఈ వాతావరణానికి శరీరము అడ్జస్ట్ కావడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. వాతావరణ మారుతున్న కొద్దీ వ్యాధుల ముప్పు పెరిగే అవకాశం ఉందని, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అనేక వ్యాధులు ప్రజానీకంపై దాడి చేస్తూ ఉంటాయి. చలికాలంలో ఎక్కువ సమయం ఇంట్లోనే ఉండటం వలన సూర్యరశ్మి తక్కువ కావడం వల్ల విటమిన్ డి తగ్గిపోయి మన శరీరంలోని రోగనిరోధ శక్తి బలహీన పడుతుందన్నారు. దీనికి తోడు చల్లని వాతావరణంలో వైరస్ లు ఎక్కువ కాలం జీవించగలవని, మన శరీరంలోకి వెళ్లి మరింత వృద్ధి చెందే ప్రమాదం ఉంది. ఈ సమయములో హానికర వైరస్లు శరీరంలోకి ప్రవేశించి ప్రజలను అనేక రకాల అవస్థలకు గురికావడం జరుగుతుందన్నారు.

### శీతాకాలంలో వచ్చే జబ్బులు తీసుకోవలసిన జాగ్రత్తలు..

శీతాకాలంలో అప్పర్ రెస్పిరేటరీ సంబంధించిన సమస్యలు రావడానికి ముఖ్య కారణమైన వైరస్... రైనో వైరస్. ఈ వైరస్ లు దాదాపు 200 రకాలు ఉన్నాయి. ఒక వ్యక్తి తుమ్మినప్పుడు నోరు మరియు ముక్కు నుండి బయటికి వచ్చిన శ్వాస కోస బిందువుల ద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వైరస్ వ్యాప్తి చెందుతుంది. తద్వారా .. శీతాకాలంలో. 1. గొంతు నొప్పి 2.. జలుబు. 3. దగ్గు. 4. జ్వరము: వంటి వ్యాధులు సంభవిస్తాయి. మరియు వీటితోపాటు పలు రకాల అంటూ వ్యాధులు అయిన.... కంటి వ్యాధులు, చర్మ వ్యాధులు. అలర్జీ. .. ఆస్తమా, సి ఓ పి డి, అలర్జిక్ బ్రాంకైటిస్ , నిమోనియా...లాంటి శ్వాస కోస వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది.

1. చేతులను తరచుగా గోరువెచ్చని నీటితోనూ, సబ్బు నీటితోను, లేదా శానిటైజర్ తోను శుభ్రం చేసుకోవాలి... 2. దుమ్ము,దూలిని నివారించడానికి నోటిని ముక్కును కప్పుకోవాలి. 3. చలికాలను దాహం తక్కువగా ఉంటుంది. కావున కాచి చల్లార్చిన నీటిని పుష్కలంగా తీసుకోవాలి. 4. రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్లు, మినరల్స్, నారింజ, బొప్పాయి లాంటి పండ్లు, కాయగూరతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. అల్లము, బచ్చల కూర బ్లూబెర్రీస్ లాంటివి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి మరింత పెరుగుతుంది. 5. క్రమము తప్పకుండా వ్యాయామం చేయాలి. 6. శరీరం వెచ్చగా ఉండేలా స్వెటర్లు, చేతులకు గ్లౌజు,కాళ్లకు స్నాక్స్ ధరించాలి. పిల్లలను ఉదయం ఎండ వచ్చాక కాసేపు సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. 7. శీతాకాలంలో పిల్లలకు ఫ్రైడ్ ,ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉంచాలి. 8. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలి. 9. ముఖ్యంగా దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు అరచేతుల మీద కాకుండా మోచేయి మీద తుమ్మాలి. తద్వారా వైరస్ నివారించవచ్చు. 10. మన వాడుకునే పాత్రలు టవల్స్, బ్రేస్సులు ఇతరులు పంచుకోకూడదు. 11. జలుబు, దగ్గు ఉన్నప్పుడు ఇతరులకు వ్యాప్తి చందకుండా ఉండేందుకు బయట తిరగకుండా ఇంట్లోనే ఉంటే మంచిదని డాక్టర్ పోగుల కుమారయ్య సూచించారు.



డాక్టర్ పోగుల కుమారయ్య.
సీనియర్ మోస్ట్ హెూమియోపతి ఫిజీషియన్. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతి ఫిజీషియన్స్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. ఆంధ్ర ప్రదేశ్.

### మధుమేహం బిపి ఉన్నవారు జాగ్రత్త..

శీతాకాలంలో బి.పి.,మధుమేహం ఉన్నవారు ఎక్కువగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. వీరిలో ఉష్ణోగ్రత తగ్గడం వల్ల రక్తనాళాలు సంకోచిస్తాయి. దీనివల్ల రక్తప్రసరణలో ఇబ్బందులు ఏర్పడతాయి. శీతాకాలంలో జీర్ణక్రియ బలహీనంగా ఉండటం వలన కడుపునొప్పి సాధారణంగా వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల విరోచనాలు, వాంతులు తరచుగా వస్తూ ఉంటాయి. వీటి వల్ల శరీరం బలహీన పడుతుంది. కావున ఈ కాలంలో ఆహారంపై జాగ్రత్తలు అవసరని డాక్టర్ కుమారయ్య సూచించారు.

### చలికాలం వచ్చే సమస్యలకు హెూమియోపతి మందులు..

అకోనైట్, అలియమ్ సెఫా , ఆర్సనికం ఆల్బమ్,. బ్రయోనియా , యుఫ్రిషియా, యుపటోరియమ్ పర్ఫ లేటం, ఇన్ఫ్లుఎంజా. జెల్సీనియం, హేపర్ సల్ఫ్, నేట్రం మూర్, పల్స్ స్టిల్లా, లాంటి మందులు లక్షణాలను బట్టి, వ్యక్తిని బట్టి డాక్టర్ పర్యవేక్షణలో తీసుకోవాలని డాక్టర్ పోగుల కుమారయ్య తెలిపారు.





## స్ఫూర్తి ప్రదాత.. అనంత వెంకటరెడ్డి










## పత్రికలు వాస్తవాలను వెలికి తీయాలి

**– క్యాలెండర్ ఆవిష్కరణలో రూరల్ సీఐ వెంకట రమణ**

రాయదుర్గం, మేజర్ న్యూస్: నిరంతరం సమాజ శ్రేయస్సు దృష్ట్యా ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంటూ వార్తలను సేకరించే పాత్రికేయులు వాస్తవాలను వెలికి తీసి , ప్రజలకు అండగా నిలబడాలని రూరల్ సీఐ వెంకట రమణ అన్నారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నేటిదినపత్రిక "సూర్య" క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా అవినీతి, అక్రమాలు వెలికి తీసే సమయంలో వాస్తవాలు గ్రహించాలన్నారు. నేటి దినపత్రిక సూర్య సంచలన వార్తలకు కేరాఫ్ గా నిలవడం అభినందనీయమన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ఎన్.క్రిష్ణ , మురడి ఎంపీటీసీ గంగాధర , సామాజిక కార్యకర్త నాదేఆలి ,కాంట్రాక్టర్ తిప్పేస్వామి తో పాటు సూర్య ఆర్సీ ఇంచార్జ్ పసుపులేటి వన్నప్ప , డి.హీరేహాళ్ విలేకరి శివప్రసాద్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు డీఎస్పీ కౌన్సిలింగ్



కదిరి, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని 40 మం ది పాత కేసుల్లో నేర స్తులు, రౌడీ షీటర్లకు ఆదివారం సా యంత్రం కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ నందు కదిరి డీఎస్పీశివ నారాయణస్వామి కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీట్ ఉన్నవారు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మంచి ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు పట్టణ బహిష్కరణ చేస్తామని డి.ఎస్.పి హెచ్చరించారు. కార్యక్రమం లో పట్టణ సిఐ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏఐవైఎఫ్ 20 వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆదివారం నగరంలో నగర సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సంద్భంగా అనంతపురం ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాయదుర్గం పట్టణం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 20వ జిల్లా మహాసభలు ఈనెల 7వ తేదీన నిర్వహింబడుతుందని పేర్కొన్నారు. ఈ సభకు నగరం నుండి పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ అనంతపురం నగర్ సమితి ఆధ్వర్యంలో ఫాతూరు గాంధీ సర్కిల్ నుండి క్లాక్ టవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం నిర్వహించడం జరిగిందన్నారు. రాయదుర్గంలో నిర్వహించబడుతున్న ఏఐవైఫ్ 20 జిల్లా మహాసభల్లో రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని,,ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .ఎన్నో పోరాట ఫలితంగా సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణ కు వ్యతిరేకంగా, మహిళలపై జరుగుతున్న దాడులకు నూతన



పరిశ్రమలు నెలకొల్పాలని,కియా పరిశ్రమల్లో 70 శాతం మంది ఉపాధి కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అమరావతి ఫ్రీ జోన్ చేయాలని,వివిధ సామాజిక ,ఆర్థిక రాజకీయ, అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ చర్చలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నీ నిరుద్యోగ యువతకు సమస్యలు చర్చించి పోరాటం సిద్ధం కావడానికి ఈ సభ వేదిక అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి అశోక్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మలకవేమలను నూతన మండలంగా ఏర్పాటు చేయాలి

**– మలక వేమల మండల సాధన కమిటీ**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: స్థానిక ప్రజల ఆకాంక్ష మేరకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు సకాలంలో అందడానికి, పరిపాలనా సౌలభ్యం, పాలనా వికేంద్రీకరణ లో భాగంగా మలకవేమలను నూతన మండల గా ప్రకటించాలని ఆది వారం మలక వేముల క్రాస్ లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మలక వేముల మండల సాధన కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల కోసం, వివిధ ప్రభుత్వ శాఖల సేవలు పొందడానికి మలకవేమల చుట్టు ప్రక్కల పంచాయతీల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. తద్వారా కాలయాపన, ఆర్థిక భారానికి గురికావాల్సి వస్తోందన్నారు. ఈ ప్రాంతంలోని పంచాయతీలు కొండ గుట్టల లో విస్తరించి ఉండటం మండల కేంద్రాలు దూరంగా ఉన్నందున తమ సమస్యల పరిష్కరించుకోవడానికి వ్యాయ భారాలకు గురికావాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం ముదిగుబ్బ మండల పరిధిలో ఉన్న మల్లేపల్లి, కొండగట్టుపల్లి, తప్పెటవారిపల్లి, ఒడ్డు కింద తండా, సానివారిపల్లి, మలక వేముల పంచాయతీలు, కదిరి రూరల్ మండల పరిధి లోని కాలసముద్రం, పట్నం పంచాయతీలు, నల్లమాడ మండల పరిధిలోని ఎర్రవంకపల్లి, చారుపల్లి , వేళ్ళ మద్ది, తలుపుల మండల పరిధిలోని లక్క సముద్రం పంచాయతీల ప్రజలు మండల కేంద్రాలు దూరంగా ఉన్నందున ఇబ్బందులు పడుతున్నారన్నారు. 13 పంచాయతీల పరిధిలోని సుమారు 45,000 మంది ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి, సత్వరమే ప్రజా



సేవలు అందడానికి కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని మలకవేమలను నూతన మండలంగా ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముదిగుబ్బ, నల్లమాడ, కదిరి, తలుపుల పంచాయతీలకు చెందిన జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు నాయకులు ప్రజా సంఘాల వారు హాజరయ్యారు. అంతకుమునుపు మలకవేమల మండల సాధన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా రఘునాథరెడ్డి, కన్వీనర్ గా అడ్వకేట్ భైరవ ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా చిన్నగాని నరసింహ యాదవ్, పోతిన రవీంద్రనాయుడు, ఉపకంవీనర్గా కోటిరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా భయపరెడ్డి, శ్రీరామ్ నాయక్, కొట్టాల శ్రీరాములు, రామాంజనేయులు, అడ్వకేట్ వీర నారాయణ, అశ్వర్థ నారాయణ, జీవుల నాయక్ , జీవి నాయుడు, సుబ్బారెడ్డి సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.